# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 24 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | గురువారం | 24-4-2025 | వెల : .రూ. 5.00




### కాశ్మీర్ నరమేధంపై
## సుప్రీం ఆగ్రహం

**ఉగ్రవాదుల పిరికి చర్య'గా పేర్కొన్న ధర్మాసనం**
**మృతుల కుటుంబాలకు ఘనంగా నివాళి**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
పహల్గాం ఉగ్రదాడిని సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండించింది. పర్యాటకులపై జరిగిన దాడిని 'ఉగ్రవాదుల పిరికి చర్య'గా పేర్కొంది. దాడిలో క్రూరంగా, అకాలంగా హత్యకు గురైన వారికి కోర్టు నివాళులర్పించింది. కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించింది. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ బుధవారం ఏకగ్రీవంగా

-మిగతా 2 లో




# సీనియర్లకే పెద్దపీట

## 2017 నుంచి పార్టీలో ఉన్న వారికే పదవులు

- పీసీసీ అబ్జర్వర్ల సమావేశంలో మీనాక్షి వెల్లడి
- సమావేశానికి రానివారి పేర్లు తొలగింపు
- మీటింగ్ కు ఆలస్యంగా వచ్చిన వారిపైనా వేటు
- మండలాధ్యక్ష పదవి కోసం ఐదుగురి పేర్లను పంపాలి

హైదరాబాద్, ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కాంగ్రెస్ పార్టీ పదవుల్లో సీనియర్లకు పెద్ద పీట వేయనున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జీ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో బుధవారంగాంధీభవన్ లో పీసీసీ అబ్జర్వర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 70 మంది అబ్జర్వర్లను ఆహ్వానించగా..

-మిగతా 2 లో



### ఉగ్రవాదులను
## ఊరికే వదలం

**తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు**
**ఘాటుగా హెచ్చరించిన రాజ్‌నాథ్ సింగ్**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనకు బదులు తీర్చుకుంటామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టిబదులిస్తుందని ఉగ్రవాదులను హెచ్చరించారు. పహల్గాం

-మిగతా 2 లో



### అందరి ఆమోదంతోనే
## భూభారతి

**భూముల సమస్యలకు చెక్ పెట్టేలా మార్పులు**
**భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి**

సూర్యాపేట, ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్థరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. జిల్లాలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన సభలో

-మిగతా 2 లో




# బార్డర్‌లో వార్ టెన్షన్

- కాశ్మీర్ నరమేధంతో సరిహద్దుల్లో పాక్ దళాలు
- భారీగా యుద్ధవిమానాల తరలింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
జమ్ముకాశ్మీర్ లో ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడితో మాకు సంబంధం లేదని ప్రకటించింది. ఈ మేరకు పాక్ రక్షణశాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ ప్రకటన

-మిగతా 2 లో

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

**ఓటు హక్కు వినియోగించుకున్న 66మంది**
**25న కౌంటింగ్‌కు ఏర్పాట్లు**



హైదరాబాద్,ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 77.56 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది.

-మిగతా 2 లో

### జనతా గ్యారేజ్‌లా
# తెలంగాణ భవన్


- బాధితులకు అండగా గులాబీ జెండా
- రజతోత్సవ వేడుక ఏర్పాట్లను పరిశీలించిన కేటీఆర్
- కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు నివాళి




వరంగల్ ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి..

-మిగతా 2 లో

## అఘోరీకి లింగ నిర్ధారణపరీక్షలు



- న్యాయమూర్తి ఆదేశాలు

సంగారెడ్డి, ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
చీటింగ్ కేసులో అరెస్టయిన అఘోరీకి సంగారెడ్డి జైలు అధికారులు షాక్ ఇచ్చారు. ఆడ, మగ తేలకుండా ఏ బ్యారక్‌లోనూ

-మిగతా 2 లో

## ఏపీ టెన్త్ ఫలితాలు విడుదల

- ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేశ్
- 81.14 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత
- 1,680 పాఠశాలలు 100 శాతంఫలితాలు
- 93.90 శాతం ఉత్తీర్ణతతో తొలి స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా

అమరావతి, ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ టెన్త్ ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 6,14,459 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 4,98,585




మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. 81.14 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత

-మిగతా 2 లో

## కొత్త లోగోను ఆవిష్కరించిన హైడ్రా

**హెచ్(ఐ) అక్షరంపై నీటి బొట్టు ఉన్న లోగోను రూపొందించింది**

హైదరాబాద్ ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
నగరంలోని ప్రభుత్వ స్థలాలు, చెరువుల పరిరక్షణకు కృషి చేస్తున్న హైడ్రా.. ఇకపై కొత్త లోగోతో తన కార్యకలాపాలను కొనసాగించనుంది. ఇన్నాళ్లు ఈవీడీఎం లోగోతోనే ప్రజల్లోకి వచ్చిన హైడ్రా.. తాజాగా లోగోను మార్చింది. హైదరాబాద్ నగరాన్ని సూచిస్తూ హెచ్(ఐ) అక్షరంపై నీటి బొట్టు ఉన్న లోగోను




రూపొందించింది. జల సంరక్షణ చేపడుతూనే నగరాన్ని విపత్తుల నుంచి రక్షించుకుందామని సూచిస్తూ కొత్త లోగోను తీర్చిదిద్దారు.

-మిగతా 2 లో

## తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**ఉత్తర తెలంగాణలో 45 డిగ్రీలకు చేరిక**



హైదరాబాద్, ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణలో భారీ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న

-మిగతా 2 లో

# సీనియర్లకే పెద్దపీట

(మొదటి తరువాయి)

మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు మరో ఐదుగురు రాలేదు. దీంతో వారని ఆ పదవి నుంచి తొలగించారు. అదే విధంగా మీటింగ్ కు ఆలస్యంగా వచ్చిన వారిపైనా వేటు- పడింది. 2017 నుంచి పార్టీలో ఉన్న వారికే పదవులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. మండల, బ్లాక్ అధ్యక్షుల నియామకం కోసం జిల్లాకు ఇద్దరు అబ్జర్వర్లను నియమిస్తున్నట్టు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. ప్రతి మండలం నుంచి పార్టీ మండలాధ్యక్ష పదవి కోసం ఐదుగురి పేర్లను పంపాలని సూచించారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మూడు పేర్లను పీసీసీకి పంపాలని అబ్జర్వర్లకు మీనాక్షి నటరాజన్ సూచించారు. పార్టీ నాయకత్వంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉందని, బ్రిటీష్ వాళ్లతో పోరాటం చేసిందని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, జాతీయ స్థాయి ఆలోచనలతోనే ముందుకు పోతుందని అన్నారు. గాంధీ సిద్ధాంతాలతోనే పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని అన్నారు. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గుజరాత్ మోడల్ గా చేపట్టాలని అధినాయకత్వం నిర్ణయించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విస్తారంగా జనంలోకి పోవాలని అన్నారు. సిద్ధాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటి సరిగా తెలంగాణ లో కులగణన, 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మకమని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీస్కెళ్లాలని అన్నారు. ఏప్రిల్ 25 నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు జరగనున్నాయని ప్రకటించింది. ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ జాతీయ పార్టీ జాతీయ స్థాయి ఆలోచనలతో పార్టీ పని చేస్తుంది.. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలి అని సూచనలు చేసింది. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చాలా చిత్తశుద్ధితో సీరియస్ గా పని చేయాలని హెచ్చరించింది. ఈ దేశంలోనే మొదటి సరిగా తెలంగాణలో కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. అలాగే, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.. అయితే, దేశంలో మోడీ సర్కార్, గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపట్టింది.. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని మీనాక్షి నజరాజన్ పేర్కొన్నారు.

# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు. హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు- చేశామని చెప్పారు. 30-40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు-, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె... ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీ-ర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు. 11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు.

# అందరి ఆమోదంతోనే భూభారతి

(మొదటి తరువాయి)

ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏదైనా కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. దొరగారి గొప్పతనం ... స్వార్థంకోసం.. నలుగురు వ్యక్తులు.. నాలుగు గోడల మధ్య కూర్చొని ధరణి చట్టం తీసుకొచ్చారని.. ధరణి అమలు చేసే సమయంలో వంద రోజులు రిజిష్ట్రేషన్లు జరగలేదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు- చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు అధికారులే ప్రజల వద్దకు వస్తారని.. భూములున్న ఆసాములు, రైతులు తమ భూమి భద్రంగా ఉందని గుండెపై చేయి వేసుకుని నిద్దురపోవాలన్న లక్ష్యంతో భూభారతి రూపొందించామన్నారు. రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. పైలెట్ మండలాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారంకోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు.

# తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

(మొదటి తరువాయి)

సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలకు రెడ్‌అలర్ట్ ప్రకటించింది. రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ పేర్కొంది. రెడ్ అలర్ట్ జారీ చేసిన తొమ్మిది జిల్లాలు మినహా మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాత్రి కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వడగాల్పుల ప్రభావం ఉందని.. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కామారెడ్డి, మెదక్ మహబూబ్‌నగర్ జిల్లాలకు వడ గాల్పుల హెచ్చరికలను వాతావరణ శాఖ జారీ చేసింది.

# అఘోరీకి లింగ నిర్ధారణపరీక్షలు

(మొదటి తరువాయి)

ఉంచలేమంటూ అధికారులు తేల్చి చెప్పారు. అఘోరీని తిరిగి పంపించిన సంగారెడ్డి జైలు అధికారులు.. లింగ నిర్ధారణ జరిగితే గాని ఇక్కడ ఉంచుకోలేమని స్పష్టం చేశారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు డాక్టర్ల వైద్య పరీక్షల అనంతరం లింగ నిర్ధారణ జరిగే అవకాశం ఉంది. పరీక్షల తర్వాత చంచల్ గూడ జైలుకు తరలించే అవకాశం ఉంది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన అఘోరీని పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఓ మహిళను మోసం చేసిన కేసులో అఘోరీని చేవెళ్ల కోర్టులో హాజరుపర్చగా.. న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. మరో వైపు, సంగారెడ్డి జైలుకు తరలిస్తున్న సమయంలో అఘోరీ అరుపులతో హడావుడి చేశాడు. తన భార్య వర్షిణిని తనతోనే ఉంచాలంటూ పట్టుబట్టాడు.

# ఏపీ టెన్త్ ఫలితాలు విడుదల

(మొదటి తరువాయి)

సాధించారని తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా 93.90 శాతం ఉత్తీర్ణతతో తొలి స్థానంలో ఉందని అన్నారు. 1,680 పాఠశాలలు 100 శాతంఫలితాలు సాధించాయని ఆయన ప్రశంసించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ మంత్రి లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విజయం సాధించని విద్యార్థులు నిరుత్సాహపడవద్దని, జీవితంలో రెండో అవకాశం కూడా ఉంటుందని చెప్పారు. సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుంచి 28 వరకు జరుగుతాయని, విజయం సాధించడానికి మరొక అవకాశాన్ని అందిస్తున్నామని లోకేష్ వివరించారు. ఫలితాల్లో 93.90 శాతం ఉత్తీర్ణతతో పార్వతీపురం మన్యం జిల్లా అగ్రస్థానంలో ఉండగా.. అల్లూరి సీతారామరాజు జిల్లా చివరి స్థానంలో నిలిచింది. బాలికల్లో 84.09 శాతం, బాలురలో 78.31 శాతం పాసయ్యారు. 1,680 పాఠశాలలు శతశాతం ఉత్తీర్ణత సాధించాయి. మే 19 నుంచి 28 వరకు పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇకపోతే ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్ సొసైటీ- నిర్వహించిన పది, ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. పదోతరగతి రెగ్యులర్ పబ్లిక్ పరీక్షల ఫలితాలతో పాటు వీటిని కూడా మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఓపెన్ ఎస్.ఎస్.సి పరీక్షలు 26,679 మంది రాయగా, ఇంటర్ పరీక్షలకు 63,668 మంది విద్యార్థులు హాజరయ్యారు. పదిలో 37.93 శాతం, ఇంటర్ లో 53.12 శాతంఉత్తీర్ణత నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు.

# కొత్త లోగోను ఆవిష్కరించిన హైడ్రా

(మొదటి తరువాయి)

ఈ లోగోను అధికారికంగా ఆమోదించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. హైడ్రా కార్యాలయంతోపాటు- సిబ్బంది యూనిఫాం, వాహనాలపై కొత్త లోగోను ముద్రించాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు సిబ్బంది హైడ్రా అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో కొత్త లోగోను అప్‌డేట్ చేసింది.

## కాశ్మీర్ నరమేథంపై
# సుప్రీం ఆగ్రహం

(మొదటి తరువాయి)

తీర్మానాన్ని ఆమోదించింది. బాధితులకు, వారి కుటుంబాలకు సంఘీభావం తెలిపేందుకు కోర్టు కాంప్లెక్స్‌లో జడ్జీలు, న్యాయవాదులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ బుద్ధిహీనమైన హింసాత్మక చర్య అందరి మనస్సాక్షిని కదలించింది. ఉగ్రవాదపు క్రూరత్వం, అమానవీయతకు గుర్తుగా మిగిలిందని తీర్మానంలో పేర్కొంది. 'మృతిచెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటు-న్నాం. బాధితులు, కుటుంబాలకు దేశం అండగా నిలుస్తుంది. భారతదేశానికి మకుటాయ మానంగా నిలిచే కాశ్మీర్‌లోని సహజ సౌందర్యాన్ని ఆస్వాదిస్తున్న పర్యాటకులపై జరిగిన ఈ దాడి నిస్సందేహంగా మానవత్వ విలువలకు, జీవిత పవిత్రతకు అవమానకరం. దాడిని కోర్టు తీవ్రంగా ఖండిస్తుందని తీర్మానంలో పేర్కొంది. ఉగ్రదాడులకు గురయ్యే కొండ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలను సందర్శించే పర్యాటకుల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని, జమ్ముకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతాన్నిఆదేశించాలని కోరుతూ న్యాయవాది విశాల్ తివారీ సుప్రీంకోర్టులో పిల్‌ను దాఖలు చేశారు.

# ఉగ్రవాదులను ఊరికే వదలం

(మొదటి తరువాయి)

ఉగ్రదాడి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని.. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని పేర్కొన్నారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత కుటు-ంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. దాడికి పాల్పడిన వారిని..కుట్ర పన్నిన వారిని బయటకు లాగి, తగిన బుద్ధి చెబుతామని అన్నారు. పహల్గాం ఘటనకు సంబంధించిన విషయాలు, శ్రీనగర్‌లో భద్రతా చర్యలు వంటి వాటి గురించి ఆయన ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠితో చర్చలు జరిపిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరగనున్న భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశంలోనూ ఆయన పాల్గొననున్నారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యటకులను చుట్టు-ముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపుచర్యలు చేపట్టాయి.

# బార్డర్‌లో వార్ టెన్షన్

(మొదటి తరువాయి)

విడుదల చేశారు. ఉగ్రదాడిలో ప్రాణనష్టం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. మరోవైపు, ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ అప్రమత్తమై సరిహద్దులకు యుద్ధ విమానాలను తరలిస్తోంది. సరిహద్దుల వెంట భారీగా సైన్యాన్ని మోహరిస్తున్న పాక్.. కాశ్మీర్ సరిహద్దుకు యుద్ధ విమానాలు తరలిస్తున్నట్లు సమాచారం. కాగా, ఈ ఉగ్రదాడిని ప్రపంచ దేశాలు ఖండించాయి. భారత్ కు తమ మద్దతును ప్రకటించాయి. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. మోడీకి ఫోన్ చేసి పరిస్థితులపై ఆరా తీశారు. ఈ క్రమంలో ఎల్ఓసీ సమీపంలో ఉన్న అన్ని ఉగ్రవాద శిక్షణా కేంద్రాలను ఖాళీ చేయాలని పాకిస్తాన్ ఆర్మీ సీనియర్ అధికారులు వెంటనే సూచనలు ఇచ్చారని సమాచారం. గత రాత్రి ఆలస్యంగా.. ఉగ్రవాదులను సమీపంలోని గ్రామాలకు తరలించమని ఆదేశాలు జారీ అయ్యాయని తెలుస్తోంది. భారత్ ప్రతీకారం తీర్చుకునే అవకాశం ఉన్నందున.. అంటే సర్జికల్ స్ట్రయిక్స్ లేదా వైమానిక దాడి వంటి చర్యలు తీసుకుంటారనే భయంతో పాక్ ఈ చర్యలకు పునుకొంది. ఉగ్రవాద దాడులపై ప్రతిస్పందించడంలో భారతదేశం ఆలస్యం చేయదని గత చరిత్ర చూస్తే ఇట్టే అర్థమవుతోందనే అభిప్రాయం పాక్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

(మొదటి తరువాయి)

66 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 22 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికలో ఓటు వేయగా.. బీఆర్ఎస్ మినహా అన్ని పార్టీల ఎక్స్ అఫీషియో, కార్పొరేటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమవగా.. సాయంత్రం 4 గంటలకు ముగిసింది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్ల సంఖ్య 112 మంది ఉన్నారు. వీరిలో 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటు- వేసేందుకు భవన నిర్వహణ విభాగం గదిలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు- చేయగా.. 81 మంది కార్పొరేటర్ల కోసం లైబ్రరీ హాల్‌లో ఓటు- వేసేందుకు ఏర్పాట్లు- చేశారు. ఈ నెల 25న జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కౌంటింగ్ జరుగనుంది. గత 22 ఏళ్లుగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతూ వస్తోంది. అయితే 22ఏళ్ల తర్వాత తొలిసారిగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం పార్టీలు పోటీ- చేస్తున్నారు. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగారు. ఎన్నిక నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. దాదాపు 200 మీటర్ల నుంచే రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. జీహెచ్ఎంసీ కార్యాలయం చుట్టూ బారికేడ్లను ఏర్పాట్లు- చేశారు. దాదాపు 500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు- చేశారు. దాదాపు 22 సంవత్సరాల తరువాత జరుగుతున్న ఈ ఎన్నికకు కోసం ఎన్నికల అధికారులు కూడా కట్టు-దిట్టమైన ఏర్పాట్లు- చేశారు. ఈరోజు జీహెచ్ఎంసీ కార్యాలయానికి సెలవు ప్రకటించారు. ఈనెల 25న ఉదయం 10 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభంకానుంది.

## తెలుగు పంచాంగం 24/4/2025,గురువారం



మాసం: చైత్రమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి: ద్వాదశి -మధ్యాహ్నం 2:32 వరకు, అనంతరం త్రయోదశి ప్రారంభం
నక్షత్రం: శతభిష - ఉదయం 10:49 వరకు, అనంతరం పూర్వాభాద్ర
యోగం: బ్రహ్మ - మధ్యాహ్నం 3:55 వరకు, తరువాత ఇంద్ర
కరణం: భాలవ - మధ్యాహ్నం 2:32 వరకు, అనంతరం కౌలవ
ఋతువు: వసంత ఋతువు
అయనం: ఉత్తరాయణం
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:57AM
సూర్యాస్తమయం: సాయంత్రం 6:30PM
చంద్రోదయం- చంద్రాస్తమయం
చంద్రోదయం: తెల్లవారుజామున 3:06 AM
చంద్రాస్తమయం: మధ్యాహ్నం 3:10 PM
శుభ సమయాలు
అమృతకాలం: రాత్రి 1:53 AM నుండి 3:21 AM వరకు (తేదీ మారిన తర్వాత)
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:49 AM నుండి 12:39 PM వరకు
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 1:48 PM నుండి 3:22 PM వరకు
యమగండం: ఉదయం 5:57 AM నుండి 7:32 AM వరకు
దుర్ముహూర్తం: ఉదయం 10:58 AM నుండి 11:49 AM & సాయంత్రం 3:06 PM నుండి 3:57 PM వరకు

# ఖబర్దార్ పాకిస్తాన్ ఉగ్రవాదులారా..

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి హెచ్చరిక
-ఉగ్రవాద కుక్కలను కేంద్రం ఏరిపారేస్తుందని స్పష్టీకరణ



**షాద్ నగర్, ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జమ్ము కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో ఉగ్రవాదులు పంజా విసిరారనీ పర్యాటకులపై జరిగిన కాల్పుల ఘటనలో 26మందికి పైగా దుర్మరణం పాలయ్యారని ఎంతోమంది అమాయక పర్యాటకులు గాయపడ్డారని ఖబర్దార్ ఉగ్రవాదులరా అంటూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పేర్కొంటూ.. ఉగ్రవాదుల దుశ్చర్యతో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయనీ పేర్కొన్నారు. పహల్గాంలోని బైసరన్ వ్యాలీ ఎగువ ప్రాంతంలోని ఒక పర్యాటక రిసార్టు వద్ద ఈ దాడి జరిగిందనీ ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాల ద్వారా మాత్రమే చేరుకునే వీలుంటుందన్నారు. ఇలాంటి ప్రాంతంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. సైనిక తరహా దుస్తుల్లో వచ్చిన దుండగులు ఈ దాడికి తెగించారని పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని పక్కా ప్రణాళికతోనే ఈ దాడికి పాల్పడ్డారని శ్రీ వర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాద కుక్కలను ఏరివేస్తామని దీని వెనుక పాకిస్తాన్ ప్రమేయం ఉందని ఆయన ఘాటుగా విమర్శించారు. భారత్ శాంతిని కాంకాంక్షిస్తుంటే పాకిస్తాన్ మాత్రం ఉగ్రవాదులను ప్రేరేపించి శాంతికి భంగం వాటిల్లెల విచ్చర్ల పాల్పడుతుందని శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. ఉగ్రవాదులను పక్క ఎరివేస్తామని కేంద్రం చూస్తూ ఊరుకోదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా నేతృత్వంలో ఉగ్రవాదులకు తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. యావత్ భారతావని ఈ దుశ్చర్యను రాజకీయాలకు అతీతంగా ఖండించాలని భారతమాత సేవలు అందరూ ఏకమై ముక్తకంఠంతో పాకిస్తాన్ దుశ్చర్యలను ఖండించాలని శ్రీ వర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# కోట మైసమ్మ అనుగ్రహం అందరిపై ఉండాలి..

-షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్..
-చెగిరెడ్డి ఘనపూర్ గ్రామంలో కోట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమలో పాల్గొన్న ఎమ్మెల్యే..



**షాద్ నగర్, ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కోట మైసమ్మ అనుగ్రహం ప్రజలన అందరిపై ఉండాలని షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు చౌదర్ గూడ మండలం చెగిరెడ్డి ఘనపూర్ గ్రామంలో కోట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట మైసమ్మ అమ్మవారి అనుగ్రహం చేగిరెడ్డి ఘనపూర్ గ్రామ ప్రజలందరిపై ఉండాలని గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పచ్చని పంటలతో ఉండాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేగిరెడ్డి ఘనపూర్ గ్రామ వాసి మెయిన్ స్ట్రీమ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ కొందుర్గ్ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి ,చౌదర్ గూడా మండల అధ్యక్షులు చలివేంద్రపల్లి రాజు ,షాద్ నగర్ బీసీ సెల్ తాలూకా అధ్యక్షులు నాయనోనిపల్లి చంద్రశేఖర్,మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రెడ్డి,ఆంజనేయులు, సలీం,బాలరాజ్, భాస్కర్, రవి, శ్రీనివాస్, అశోక్,యాదయ్య, చేగిరెడ్డి, ఘనపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివ మోహన్ రెడ్డి నర్సింలు, యాదయ్య, చంద్రకాంత్, మల్లేష్,అంజి తదితరులు పాల్గొన్నారు.

# పిరికిపంద చర్యలతో భారతదేశాన్ని గెలువలేరు




**కల్వకుర్తి, ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కాశ్మీర్లో ఉగ్రవాదులు జరిపిన దాడిపై నిరసన వ్యక్తం చేస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో వివిధ హిందూ సంఘాలు పాల్గొనగా ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కశ్మీర్లో ఉగ్రవాదుల దాడి అమాయకులను బలి తీసుకోవడం పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదంగా భావించి పాకిస్తాన్ ఉగ్రవాదులను తొక్కి అణచివేయాలని, కాశ్మీర్లో ఇప్పుడిప్పుడే పర్యాటక రంగం వృద్ధి చెంది అక్కడి సామాన్యులకు యువతకు ఉపాధి లభిస్తున్న తరుణంలో ఉద్దేశపూర్వకంగానే ఉగ్రవాదులు పర్యాటక రంగాన్ని దెబ్బతీసే ఉద్దేశంతో దాడి చేశారని ఇలాంటి పిరికిపంద చర్యలకు భారతదేశం ఎప్పటికీ తలవంచదని దెబ్బకుదెబ్బ తీసుకోవాలని ప్రతి భారతీయుడు జీవితంలో ఒక్కసారైనా కాశ్మీర్ పర్యటనకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, బిజెపి, బజరంగ్ దళ్, హిందూ వాహిని, హిందూ ఐక్యవేదిక, నాయకులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

ఏఐ టెక్నాలజీ ఉపయోగించి భద్రత పెంచాలి



**షాద్ నగర్, ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక ప్రాంతమైన పహల్‌గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో అనేక మంది టూరిస్టులు మరణించడం జరిగిందని సామాజికవేత్త నీల రవీందర్ ఒక ప్రకటనలో ఈ ఉగ్రదాడిని ఖండిస్తున్నామన్నారు , కాల్పుల్లో మరణించడం మరియు గాయపడిన సంఘటన చాలా బాధాకరమైనది, ఖండించదగినది మరియు ఆందోళనకరమైనది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ. ప్రభుత్వం ఈ ఘటనను అత్యంత సీరియస్‌గా తీసుకుని కఠిన చర్యలు తీసుకొని నిందితులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ, ఏ ఐ టెక్నాలజీ ద్వారా మరింత భద్రతను పెంచాలని అన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**చిన్న శంకరంపేట ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మండల కేంద్రానికి చెందిన ఆడపడుచు సత్తెమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి కంజర్ల చంద్ర శేఖర్ మరియు డాక్టర్ శ్రీదర్ రాధిక దయాగ్నొస్టిక్ సెంటర్ తూప్రాన్ వారు 8000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు, ఈ కార్యక్రమం లో ఉడుత శ్రీమాన్ ,నిద్రబోయిన స్వామి, తుపాకుల శ్రీనివాస్, మాల్తుం భాస్కర్, ఆడపడుచు నాగరాజు, జోగు నాగరాజు, మల్ల అనిల్, మ్యకల బాబు,సాడిమెల రవి వర్మ, జోగు మహేష్, సిద్దిరెడ్డి మహేష్ రెడ్డీ, మల్తుం శ్రీహరి, గౌరని మహేష్ , పాంబండ రాముల, పాంబండ రాజు, మల్ల దేవ రాజు, మ్యాకల స్వామి, మ్యాకల ఎల్లం, గుడిబండ సత్యం, గుడి బండ కృష్ణ తదితరుల పాల్గోన్నారు

# అమాయకులపై ఉగ్రవాదుల కాల్పులు క్షమించరాని నేరం

-షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
-పహల్గాంలోని కాల్పుల ఘటనపై తీవ్ర ఆవేదన
-కాల్పుల్లో మృతి చెందిన వారికి ప్రగాఢ సానుభూతి



**షాద్ నగర్, ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జమ్మూ కశ్మీర్ పహల్గాంలోని బైసరన్ మైదాన ప్రాంతంలో మంగళవారం ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన ఘటనపై షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది క్షమించారని నేరమని ఆయన పేర్కొన్నారు. అమాయక భారత పర్యటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే సైనికులు పట్టుకొని ప్రజలు చూస్తుండగానే బహిరంగ ప్రదేశాల్లో ఉరితీసి చంపాలని ఎమ్మెల్యే శంకర్ డిమాండ్ చేశారు. భారతదేశంలో ఎంతో శాంతిని సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తుంటే కొన్ని విదేశీ శక్తులు భారత్ పై పగతో రాజకీయంగా ఏం చేయలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుండడం సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి ఘటనలతో భారత్ ఆత్మస్థైర్యం దెబ్బ తీయలేరని ప్రతి పౌరుడు పంజా బిగించి ఉగ్రవాదుల భరతం పట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. రక్తపాతంతో రాజకీయాలను శాసించలేరని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భారత్ లో ఉగ్రవాదుల పొరపాటును వెంటనే నిర్మూలించాలని ఉగ్రవాదులను గుర్తించి వారిని ఏరి పారేయాలని సూచించారు. భారత్ ఎంతో సమయంతో ప్రపంచంలోని ఒక గొప్ప శాంతి దేశంగా వర్ధిల్లుతుందని దీనిని దెబ్బతీయాలని కొన్ని దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నయని ఇలాంటి వారి ఆటలు కొనసాగనివ్వవద్దని పేర్కొన్నారు. ఉగ్రవాదుల చేతిలో హతమైన భారత ప్రజలు పర్యటకులు ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.


# ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం



**కల్వకుర్తి, ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. బుధవారం, కళాశాల ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం విశేషమని, వారి పట్టుదలతో చదువుకొని ఆర్ట్స్, సైన్స్, ఒకేషనల్ విభాగాల్లో ప్రతిభ చాటడం అభినందనీయమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. విద్యార్థులు తమ గురువులను ఆదర్శంగా తీసుకొని మంచి ర్యాంకులు సాధించడం కళాశాల గర్వకారణమని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనుభవం ఉన్న అధ్యాపకులు, అన్ని వసతులు అందుబాటులో ఉండడం వల్ల నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని వివరించారు. ప్రథమ సంవత్సరంలో మరింత మంది విద్యార్థులు ప్రవేశాలు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

- డాక్టర్ శ్యామ్ సుందర్



**వెల్దండ, ఏప్రిల్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని తండాలలో సీజన్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని పశువులలో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణ చర్యలు చేపట్టడం జరిగింది. పశువులకు టీకాలు వేయడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పశు వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ సుందర్ తెలిపారు. బుధవారం లాల్ తండా, ఎంజీ కాలనీ తండా, మర్రిగుంట తండాలలో పశు వులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు అందించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది నరేష్ రెడ్డి, నరసింహ, ఫణిందర్ రెడ్డి, శ్రీనివాసులు, తిరుపతయ్య, బాలు, మొగులయ్య, సాయిబాబా, విజేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ టీకాలు పశువుల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని, రైతులు తమ పశువులకు టీకాలు వేయడం ద్వారా వ్యాధులను దూరం చేయగలరని డాక్టర్ శ్యామ్ సుందర్ సూచించారు.

# భూ భారతి,కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన కల్పించిన కలెక్టర్ నారాయణ రెడ్డి

**బాలాపూర్, ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బాలాపూర్ మండలంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొత్త చట్టం ద్వారా భూముల విషయంలో ఉన్న అనిశ్చితి మరియు అభద్రత భావాలకు తావు లేకుండా, జవాబుదారితనాన్ని పెంచే లక్ష్యంతో ప్రభుత్వం భూ భారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఆయన వివరించినట్లు, ఈ చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, ఆర్ఓఆర్ మార్పులు, సాదా బైనామాల వంటి సేవలు సులభతరం అవుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు, ముఖ్యంగా రైతులు తమ సమస్యలను ప్రభుత్వం కార్యాలయాల చుట్టూ తిరగకుండా పరిష్కారం పొందేందుకు భూ భారతి చట్టం ప్రభావం చూపుతుందని తెలిపారు. ఇదే కార్యక్రమంలో భూముల సర్వే, హద్దులు, కొలతలు మరియు భూమి వివరాలు 'భూధార్' పుస్తకంలో ఒకే చోట భద్రపరిచే విధానం ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. సాదా బైనామాల పరిష్కారం వేగంగా జరగడంతో పాటు, వారసత్వ మ్యూటేషన్ మరియు హక్కుల సంక్రమణను గడువులో పూర్తి చేయడం జరుగుతుందని వివరించారు. చట్టం ప్రకారం అభ్యంతరాలు ఉంటే, వాటిని సుముఖ పరిష్కారానికి తహసీల్దార్ నుండి ఆర్డీవో, కలెక్టర్ వరకు అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించబడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కో ఆపరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, కందుకూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, బాలాపూర్ మున్సిపల్ కమిషనర్ శివపార్వతి, మండల అధికారులు, రైతులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
నిజం బయటకి తీయటం కోసం, నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ సంప్రదించండి.
అన్ని వేళాల మీతో పాటు ఉంటుంది.
ఈమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# ఏసీబీ వలలో విద్యుత్.ఏఈ

-అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలకు చిక్కిన మరో చేప
- రైస్ మిల్లు విద్యుత్ కనెక్షన్ కోసం రూ.50వేలు డిమాండ్
-రూ. 10వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత
-ఏఈని అదుపులోకి తీసుకున్న అధికారులు



**బివనపర్తి ఏప్రిల్ 23( నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్):**
వనపర్తి విద్యుత్ శాఖలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలకు మరో చేప చిక్కింది.రైస్ మిల్లుకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు కోసం వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ విద్యుత్ ఏఈ.కొండయ్య పని చేసే కాంట్రాక్టరును రూ.50వేలు డిమాండ్ చేయగా..గతంలో రూ. 30వేలు తీసుకోగా.. బుధవారం వనపర్తి ఎస్ఈ కార్యాలయంలో మరో రూ.10వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి మహబూబ్ నగర్ ఏసీబీ డిఎస్పీ. బాల కృష్ణ మీడియాకు అందించిన వివరాల ప్రకారం....వనపర్తి జిల్లా ఘనపూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో ఓ రైస్ మిల్లుకు విద్యుత్ కనెక్షన్ కోసం గత ఐదు నెలల క్రితం కాంట్రాక్టర్ ఘనపూర్ విద్యుత్ ఏఈ. కొండయ్యను సంప్రదించారు.విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలంటే రూ.50వేలు లంచంగా ఇవ్వాలని ఏఈ డిమాండ్ చేశాడు. ఇందుకు కాంట్రాక్టర్ అంగీకరించారు.గతంలో ఒప్పుకున్న ప్రకారం కాంట్రాక్టర్ మొదటగా రూ.30వేలు ముట్టజెప్పాడు. మిగిలిన అమౌంట్ రూ. 20వేలు ఇవ్వాలని ఏఈ ఒత్తిడి చేయడంతో సదరు కాంట్రాక్టర్ ఏసీబీని ఆశ్రయించాడు.ఏఈని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడానికి ఏసీబి అధికారులు పథకం రచించారు.వనపర్తి విద్యుత్ ఎస్ఈ కార్యాలయంలో కాంట్రాక్టర్ విద్యుత్ ఏఈ.కొండయ్యకు రూ.10వేలు లంచం ఇచ్చాడు. అప్పటికే అక్కడ మాటు వేసి వున్న ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా ఏఈని పట్టుకుని, నగదు స్వాధీనం చేసుకున్నారు.గత ఏడాది మే 31న వనపర్తి విద్యుత్ శాఖలో ముగ్గురు అధికారులు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. మరో విద్యుత్ అధికారి ఏసీబీకి పట్టుబడటంతో వనపర్తి జిల్లా అంతటా చర్చనీయంశంగా మారింది.

# ముంజలపై ఘర్షణ

- ఇద్దరికి గాయాలు
-ఇర్విన్ గ్రామంలో ఘటన, కేసు నమోదు చేసిన మాడుగుల పోలీసులు



**మాడుగుల, ఏప్రిల్ 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మాడుగుల మండలంలోని ఇర్విన్ గ్రామంలో పొలం ముంజల కోతపై జరిగిన మాటామాటా ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడినట్లు సమాచారం. గాయపడ్డవారు గోరటి యాదయ్య, అతని కుమారుడు కిరణ్‌లుగా గుర్తించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం – మంగళవారం ఉదయం 6:30 గంటల సమయంలో గోరటి యాదయ్య తన కుమారుడు కిరణ్‌తో కలిసి పొలంలో తాటి చెట్ల ముంజలను కోయించేందుకు కూలీలను తీసుకొచ్చారు. అదే సమయంలో పక్క పొలానికి చెందిన గోరటి వంశీ, గోరటి జంగయ్య, గోరటి యాదగిరిలు అక్కడకు వచ్చి ముంజలు కోయిస్తుండటాన్ని అభ్యంతరం తెలిపారు. "ముంజలు కోయమని మీకు ఎవరు అనారూ?" అంటూ కార్మికులను అసభ్యంగా దూషించారు. దీంతో యాదయ్య స్పందించి, "ఈ తాటి చెట్లు నా పొలానివి. నేనే కోయమని చెప్పాను" అని చెప్పినట్లు సమాచారం. దీంతో విసిగిపోయిన వంశీ తాళ్లు గీసే కత్తితో యాదయ్యను గడ్డముపై గాయపరిచినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అతని కుమారుడు కిరణ్ మధ్యలోకి వచ్చి వారిని ఆపేందుకు ప్రయత్నించగా, జంగయ్య, యాదగిరిలు అతన్ని జుట్టు పట్టుకొని కింద పడేసి కాళ్లతో తన్నినట్లు ఆరోపణలు ఉన్నాయి. గాయపడిన ఇద్దరిని స్థానిక ఆసుపత్రికి తరలించగా, యాదయ్యకు తలకు, కిరణ్‌కు శరీరంపై గాయాలైనట్లు వైద్యులు తెలిపారు. బాధితుడైన యాదయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాడుగుల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఉగ్రవాదాన్ని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

-మంచాల మండల కేంద్రంలో అమరులకు నివాళులు








**మంచాల, ఏప్రిల్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కాశ్మీర్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడికి నిరసనగా మంచాల మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దేశానికి సేవలందిస్తూ అమరులైన అమాయక ప్రజలకు ఘన నివాళు లర్పిస్తూ, మౌనం పాటించి హృదయపూర్వకంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ మంచాల మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ నేతృత్వంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి మాట్లాడుతూ, "ఇది పిరికిపంద చర్య. మతం అనే ముసుగు వేసుకొని అభం శుభం తెలియని ప్రజలపై ఉగ్రదాడికి పాల్పడటం హేయమైన చర్య" అని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి చర్యలతో భారతదేశాన్ని వెనక్కి నెట్టు తలంచే ప్రయత్నాలు విఫలమవుతాయన్నారు. దేశం అభివృద్ధిపథంలో ముందుకు సాగుతుంటే, అడ్డుపడే ప్రయత్నాలను ప్రజలే తిరస్కరిస్తారని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన అభివృద్ధి కార్యాచరణకు దేశ ప్రజలంతా అండగా నిలుస్తున్నారని, అంతర్జాతీయ స్థాయిలోనూ భారత్‌కు విస్తృత మద్దతు లభిస్తోందని తెలిపారు. దేశ భద్రతను భంగపర్చే ప్రయత్నాలకు ప్రతి పౌరుడు ఎదురు నిలవాలని, ఉగ్రవాదాన్ని సమూలంగా తొలగించేందుకు ప్రజల మద్దతు అవసరమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారగోని శ్రీశైలం, యారా రాజు ముదిరాజు, ఐలయ్య యాదవ్, జోగు శంకరయ్య, పూర్ణచంద్ తదితరులతో పాటు యువమోర్చా నాయకులు, వివిధ గ్రామాల నుంచి బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరుల స్మృతికి శిరసు వంచారు.

# నిజాయితీని చాటుకున్న ఇబ్రహీంపట్నం డిపో ఆర్టీసీ కండక్టర్ పద్మావతి

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇబ్రహీంపట్నం డిపో మెట్రో డీలక్స్ 224 సర్వీస్ జేబీఎస్ నుండి ఇబ్రహీంపట్నం వస్తుండగా బస్సులో ఉన్న మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన అనిత ప్రయాణికురాలు తన యొక్క మొబైల్ ఫోన్ బస్సులో పడిపోవడం జరిగింది వెంటనే బస్సు కండక్టర్ పద్మావతి గమనించి ఫోన్ లో ఉన్న నెంబర్స్ ద్వారా తెలుసుకొని ఇబ్రహీంపట్నం డిపో కంట్రోలర్ నరసింహ ఆధ్వర్యంలో ప్రయాణికురాలికి ఫోన్ ఇవ్వడం జరిగింది ప్రయాణికురాలు అనిత నా ఫోన్ విలువ 20 వేల రూపాయలు ఉంటుందని అన్నారు పోయిన ఫోను తిరిగి ఇవ్వడంతోపాటు కండక్టర్ పద్మావతి నిజాయితీ చాటుకుందన్నారు అలాగే నియోజకవర్గ ప్రజలు ఆర్టీసీ సిబ్బంది ఆర్టీసీ కానిస్టేబుల్ పద్మ పద్మావతిని అభినందించారు

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ లక్ష్యం

- కాయితి విజయ్ కుమార్ రెడ్డి




**కల్వకుర్తి, ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి పట్టణ పరిధిలోని యగంపల్లి గ్రామంలో ఏఐసీసీ పిలుపు మేరకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణ మరియు గాంధీ శాంతి సందేశాన్ని గడపగడపకు చేరవేయాలని పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ కార్యకర్తలు కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో పాదయాత్ర నిర్వహించి, దేశంలో బీజేపీ పార్టీ చేస్తున్న అరాచక పాలనను వ్యతిరేకిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ పార్టీ చేస్తున్న అరాచక పాలనను వ్యతిరేకిస్తూ, గడపగడపకు కరపత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యంగా పనిచేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు బీస బాలరాజ్, యగంపల్లి గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యం, సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మావిళ్ళపల్లి వంశీ, కిరణ్ శ్రీనివాసరెడ్డి, కిషోర్ రెడ్డి, చంద్రయ్య, భీమయ్య, వెంకటయ్య, రవి, బాలస్వామి, జాంగిర్ రామస్వామి, సత్యం, అమీర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు నివాళులు



**వంగూర్, ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వంగూర్ మండల పరిధిలోని ఉప్పల పహాడ్ గ్రామంలో కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు గ్రామస్తులు ఘనంగా నివాళులర్పించారు. కస్తూరి ఫౌండేషన్ సభ్యులు కంకణాల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామస్తులు సంఘీభావంతో పాల్గొని, అమరులైన పర్యాటకుల త్యాగాలను స్మరించుకున్నారు.

# పేద ప్రజలకు వరం సన్నబియ్యం



**వనపర్తి,ఏప్రిల్ 23 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పేద ప్రజలకు సైతం ఉన్నత వర్గాల ప్రజలు తినే సన్న బియ్యాన్ని ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం 3.10 కోట్ల మంది ప్రజలకు ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. బుధవారం శ్రీరంగాపూర్ మండలంలోని పశువుల వెంకటయ్య, మంజుల అనే లబ్ధిదారుని ఇంట్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలసి సహపంక్తి భోజనం చేశారు. ప్రభుత్వం చౌకధర దుకాణం ద్వారా ఇచ్చిన సన్న రకం బియ్యం నాణ్యత ఎలా ఉంది అనేది స్వయంగా తిని తెలుసుకున్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అందులో భాగంగానే చౌక ధర దుకాణం ద్వారా పేద ప్రజలకు సన్న రకం బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఇందిరమ్మ ఇల్లు కావాలా అని పశువుల వెంకటేష్ వారి సతిమణి మంజుల ను అడిగి తెలుసుకున్నారు. స్పందించిన కుటుంబ సభ్యులు సన్న బియ్యం అన్నం ఎంతో రుచికరంగా ఉందని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో మాట్లాడారు రుచికరమైన భోజనం పెట్టినందుకు పర్వతాలుకు జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ మురళి, ఇతర మండల అధికారులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే. మేఘా రెడ్డి



**వనపర్తి,ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మృతి చెందిన బాధిత కుటుంబాలను బుధవారం వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి పరామర్శించారు.వనపర్తి పట్టణం మర్రికుంట సరస్వతి కాలనీకి చెందిన కొత్త ప్రభాకర్ రెడ్డి సతీమణి వరలక్ష్మి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అలాగే అచ్చుతాపురం గ్రామానికి చెందిన నారాయణ్ రెడ్డి సతీమణి కళావతమ్మ ప్రమాదవశాత్తు కిందపడి చికిత్స పొందుతూ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి,మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి,మాజీ జెడ్పీటిసి వెంకటయ్య యాదవ్ ఉమ్మాల రాములు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండ ప్రశాంత్ రెడ్డి హత్యకు కుట్ర కేసులో ఇద్దరి అరెస్టు జిల్లా ఎస్పీ జానకి



**మహబూబ్నగర్ జిల్లా ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)** దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జ్ భారతీయ జనతా పార్టీ పై హత్యకు కుట్ర చేసిన కేసులో ప్రధాన నిందితులు ఇద్దరినీ అరెస్టు చేసినట్లుగా జిల్లా ఎస్పీ జానకి వెల్లడించారు బుధవారం బూత్పూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహబూబ్నగర్ మండలం పరిధిలోని తిమ్మసానిపల్లి గ్రామానికి చెందిన కాట్రావత్ రూప్సింగ్ నాయక్ తండ్రి గోపి నాయక్ వద్ద ప్రశాంత్ రెడ్డి ఇటికలు కలుగోలు చేశారు అని తెలిపారు అందుకు సంబంధించిన నలభై వేల రూపాయలు మోసం చేశాడంటూ రూప్ సింగ్ నాయక్ మనసులో పెట్టుకున్నాడని పేర్కొన్నారు 2015లో హత్యకు గురైన అరుణాచలం రాజు కేసులో నిందితుడిగా ప్రశాంత్ రెడ్డి మరి కొంతమంది ఉన్నారు ఈ కార్యక్రమంలో రూప్ సింగ్ అరుణాచలం రాజుకుమారుడు నవీన్ సంప్రదించి తనకు 5 లక్షలు ఇస్తే కొండా ప్రశాంత్ రెడ్డిని చంపుతానని చెప్పాడని మీడియాకు తెలిపాడు కానీ నవీన్ రాజు అంత డబ్బు తన వద్ద లేదని లక్ష ఇవ్వడానికి అతడు అంగీకరించాలని పేర్కొన్నారు రూప్ సింగ్ హైదరాబాదులో నివాస ఉంటూ కర్ణాటక ప్రాంతానికి చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తితో కలిసి ప్రశాంత్ రెడ్డిని అనుమానస్పద.వ్యక్తులు ఫాలో అయిన విషయం గుర్తించామని అన్నారు అరుణాచలం రాజు అత్యకేసు లో నిందితులుగా ఉన్న కుమారి నరసింహ ఫోన్లో రూప్ సింగ్ తో మాట్లాడగా ప్రశాంత్ రెడ్డి ని చంపే ప్లానింగ్ అతనికి చెప్పాడని ఎస్పీ వివరించారు

## చెట్టు = అమ్మ
## చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.


"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# గోదావరి హాల్ లో ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారానా ముఖాముఖి...

**హైదరాబాద్,ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఎస్ సి ఈ ఆర్ టి గోదావరి హాల్ లో ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రానా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో డీఎస్సీ నర్సింహారెడ్డి, ఐఏఎస్ హరిత, దేవసేన, అధికారులు లింగయ్య, రమేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్న సమావేశంలో గుణాత్మక విద్య, విద్యార్థుల నమోదు అంశాలపై ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో అభిప్రాయ శాఖలను సేకరణ చేశారు.

గుణాత్మక విద్య, విద్యార్థుల నమోదు పై టీపీటీఎఫ్ పక్షాన అభిప్రాయాలను, టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి, ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ఎం.ప్రకాశ్ రావు అభిప్రాయాలను వెల్లడించారు. గుణాత్మక విద్య, విద్యార్థుల నమోదు, అభివృద్ధికి సంబంధించిన అంశములపై టీపీటీఎఫ్ అభిప్రాయాలు - సూచనలు తెలిపింది. తెలంగాణలో విద్యారంగం సంక్షోభంలో ఉన్నదని, రాష్ట్రంలో అనేక సంస్థలు చేపట్టిన సర్వేల ద్వారా విద్యార్థులలో కనీస అభ్యసన స్థాయిలు లేవని, ప్రభుత్వ నిర్వహణ స్థాయి లోపభూయిష్టంగా ఉన్నదని స్పష్టంగా తెలుస్తుంది. ఇట్లాంటి సందర్భంలో విద్యాశాఖ చొరవ తీసుకొని విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించుటకు, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుదలకు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి సూచనలు కోరుతూ ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాన్ని ఏర్పరచడం సంతోషకరం, ఆహ్వానించదగినది. సంఘాల ప్రోగ్రెసివ్ ఆలోచనా విధానాలను పరిగణలోకి తీసుకుంటారని ఆశిస్తున్నాము. ఇట్లాంటి చర్చలను కొనసాగించాలని కోరుతున్నాము. మన రాష్ట్రంలో అనేక పాఠశాలలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ నిర్వహణలోనే జిల్లా పరిషత్, ప్రభుత్వ, ఎయిడెడ్, నవోదయ, కస్తూర్బా, ట్రైబల్ రెసిడెన్షియల్, బి.సి. రెసిడెన్షియల్, ఎస్.సి. రెసిడెన్షియల్, మైనారిటీ రెసిడెన్షియల్ మొదలగు పాఠశాలలు కొనసాగుతున్నవి. వివిధ రకాల్కెన పాఠశాలల్లో వివిధ ప్రమాణాలు కలిగిన విద్య దొరుకుందని ప్రభుత్వమే సమాజం ముందు పెడుతున్నది. ప్రభుత్వాలు మారుతున్న క్రమంలో కొత్త రకమైన మరికొన్ని పాఠశాలలను నెలకొల్పుతూ అప్పటి వరకు ఉన్న పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తూ, పాత పాఠశాలలో నాణ్యమైన విద్య అందదని ప్రభుత్వ విధానాలే స్పష్టం చేస్తున్నాయి. ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పడమనేదే ఒక అశాస్త్రీయమైన పద్ధతి, సమాజాన్ని చీల్చుతాయి అనేది టీపీటీఎఫ్ అభిప్రాయం. సమాంతరంగా అభివృద్ధి చెందడం కష్టమని అర్థమవుతున్నది. విద్యా వ్యాపారం వల్ల పేదలు మరియు సామాజిక అణచివేతకు గురవుతున్న వర్గాలకు చెందిన విద్యార్థులు విద్యావకాశాలకు దూరం అవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు తగ్గిందని ప్రభుత్వ టీచర్లను తగ్గించడం లేదా పాఠశాలలను మూసివేయడం వల్ల భవిష్యత్తులో అందరికీ విద్య అనేది నినాదంగానే మిగిలిపోయే ప్రమాదం ఉంది. విద్యా వ్యాపారీకరణ విపరీత ధోరణులకు దారులు వేస్తున్నది. మధ్య తరగతి కూడా వ్యాపార దృక్పథంతో నడిచే ప్రైవేటు పాఠశాలలవైపు విరగబడుతున్నారు. ప్రజల సంపాదన విద్యా, వైద్యానికే పోతుంది. విద్యా విధానంలో అనారోగ్యకరమైన పోటీ కారణంగా సమాజంలో ఏ విలువలు లేకుండా పోతున్నాయి. ప్రభుత్వం ఇటీవల కాలంలో కొంతమేరకు పాఠశాలలో భౌతికవసతులు,టెక్నికల్ మెటీరియల్ లను మెరుగుపరిచినప్పటికీ, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, మధ్యాహ్నభోజనం తదితర సౌకర్యాలను కల్పించినప్పటికీ విద్యార్థుల సంఖ్య పెరుగుదలలో పెద్దగా మార్పు రాకపోవడానికి కారణం ప్రభుత్వ విద్య పట్ల సమాజానికి నమ్మకం లేదనే నిజాన్ని గ్రహించి మన కార్యాచరణను రూపొందించుకోవాల్సిన అవసరం ఉందిఅలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పు దరిమిలా జడ్జీలు, మంత్రులు, అధికారులు, ఉపాధ్యాయులతో పాటు ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి ప్రయోజనం పొందే ప్రతి వారు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలనే నిబంధనలు రూపొందించి, కామన్



స్కూల్ విధానం వైపు నడిచినప్పుడే శాస్త్రీయమైన, నాణ్యమైన విద్య, అందరికీ సమానంగా అందబడుతుందనేది టీపీటీఎఫ్ భావన. ఇప్పటికిప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను



పెంచి, నాణ్యమైన విద్య అందించుటకు టీపీటీఎఫ్ బాధ్యతగా తమ ముందు కొన్ని అభిప్రాయాలతో సూచనలను తెలియజేస్తున్నాము.

### గుణాత్మక విద్య :

బోధన మరియు బోధనేతర అంశాలలో ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్యం వలన మరియు కొన్ని చోట్ల టీచర్ల నిర్లక్ష్యం దీనికి తోడుగా ఉండటం వల్ల ప్రమాణాలు గల విద్య విద్యార్థులకు అందలేకపోతున్నది. పాఠశాలల్లో పై స్థాయి నుండి పాఠశాల స్థాయి వరకు పర్యవేక్షణ పటిష్టం చేయాలి. మండల విద్యాధికారుల, డి.ఇ.ఓ.ల పోస్టులను వెంటనే నియామకం చేయాలి. శాశ్వత ప్రాతిపదికన డి.ఇ.ఓ. పోస్టులను భర్తీ చేయాలి. పాఠశాల స్థాయిలో మొదటి పర్యవేక్షణాధికారి హెడ్ మాస్టర్ యొక్క జవాబుదారీతనాన్ని పెంచాలి. హెడ్ మాస్టర్ల ఆడ్మినిస్ట్రేటివ్, అకాడమిక్ విధుల నిర్వహణ బాధ్యతాయుతంగా చేయడం వల్లనే పాఠశాల పని విధానాన్ని మెరుగుపర్చవచ్చు. ఉపాధ్యాయుల జవాబుదారీతనాన్ని పెంచాలి. అకాడమిక్ అడ్మినిస్ట్రేటివ్ పర్యవేక్షణను పకడ్బందీగా నిర్వహించాలి. రాతపూర్వకమైన పనుల నుండి టీచర్లను దూరం చేసి, బోధన లక్ష్యాల కేంద్రంగా టీచర్లు పనిచేసే విధంగా కార్యచరణ ఉండాలి. విద్యా సంవత్సరానికి ముందే అకాడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేయాలి. ఇతర డిపార్టుమెంట్ల ద్వారా మధ్యంతరంగా వచ్చు కార్యక్రమాలను తగ్గించాలి. సెలవు దినాలల్లో ఉపాధ్యాయులకు, పర్యవేక్షణ అధికారులకు కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. శిక్షణల ద్వారా నిర్దేశించబడిన లక్ష్యాలు క్షేత్ర స్థాయిలో అమలవుతున్న తీరును సరిగ్గా పర్యవేక్షించాలి. మార్పులు చేర్పులకు అవకాశం కల్పించాలి. శిక్షణలలో నాణ్యత, జవాబుదారీతనం పెరగాలి. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక రికార్డు అసిస్టెంట్‌ను ప్రతి ఉన్నత పాఠశాలలకు రికార్డు అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లను నియమించి బోధనేతర రాత పనులను అప్పగించాలి. వేసవిలో సమ్మర్ క్యాంపులు నిర్వహించాలి. కరికులమ్ అక్టివిటీస్‌తో పాటుగా బేసిక్ స్కిల్స్‌పై శిక్షణ ఇవ్వాలి. రాష్ట్రంలో పిల్లలతో కళకళలాడుతున్న నో వేకెన్సీ బోర్డులు పెడుతున్న పాఠశాలలను గుర్తించి, అందుకు గల కారణాలని పరిశోధించాలి. ఇతర పాఠశాలల్లో అమలు పరచాలి. ప్రభుత్వమే అప్లికేషన్లను ఆహ్వానించి సెలెక్ట్ చేసే బెస్ట్ టీచర్స్ విధానాన్ని పక్కకకు బెట్టి, జవాబు దారిగా ఉండే, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి, సమాజానికి నమ్మకం కల్గించే నిజమైన టీచరును గుర్తించి ప్రోత్సహించాలి. అభినందించాలి.ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ప్రభుత్వం, అధికారులు, టీచర్లు పదో తరగతిపై పెడుతున్న ప్రత్యేక శ్రద్ధను, 6. 7 తరగతులల్లోనే పెట్టాలి.

6, 7 తరగతుల విద్యార్థుల కనీస సమార్థ్యాల పెంపుకై ప్రత్యేక కార్యాచరణ విద్యాసంవత్సర ప్రారంభంలోనే స్టూడెంట్ ప్రొఫైల్‌ను అకాడమిక్, సామాజిక, ఆర్థిక నేపథ్యాలపై నిర్వహించాలి. ప్రాథమిక పాఠశాలల్లో కనీస సంఖ్యను నిర్ధారించి ప్రతి తరగతికి ఒక టీచరను నియమించాలి. ప్రతి పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయున్ని నియమించాలి. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం వల్ల కనీస సామార్థ్యాల పెంపు. సులభతరం అవుతుంది. పాఠశాలలో మొబైల్ ఆధారంగా నిర్వహించే పనులను నియంత్రించాలి. ప్రతి పాఠశాలకు వైఫై సౌకర్యం కల్పించాలి. టీచర్లు మొబైల్ వాడకాన్ని పాఠశాలల్లో నిషేదించాలి. టీచర్లకు బయోమెట్రిక్ హాజరు అమలు పరచాలి. బోధన సమయానికి నష్టం కల్గిస్తున్న విద్యార్థుల ముఖ హాజరు విధానాన్ని రద్దు చేయాలి. రిజిస్టర్‌లో ప్రత్యేక హాజరు విడుదల చేయాలి. పర్యవేక్షణతోనే వాస్తవ సంఖ్యను నమోదు చేయవచ్చు. ఎం.ఇ.ఓ.గా విధుల నిర్వహిస్తున్న హెచ్.ఎం. స్వంత పాఠశాలకు అదనంగా టీచర్స్ స్థానంలో సబ్జెక్ట్ టీచర్‌ను నియమించాలి. అకాడమిక్ ఇయర్ ముందే పాఠశాలల్లో ఉద్యోగ విరమణ పొందుతున్న టీచర్ల వివరాలను సేకరించి, సంఖ్యకు సరిపడా టీచర్లను డి.ఎస్.సి. ద్వారా ముందే ఎంపిక చేయాలి. ఉద్యోగ విరమణ పొందిన టీచర్ స్థానంలో మరునాడే కొత్త టీచరు విధులలోకి చేరే విధంగా రిక్రూట్‌మెంట్ పాలసీని రూపొందించాలి. టెక్ట్స్ బుక్ : బైలింగ్వల్ పద్ధతిలో రూపొందించిన పాఠ్య పుస్తకాలను మార్పుచేసి ఆంగ్ల మాధ్యమంలోనే రూపొందించాలి. టీచర్‌కు హ్యాండ్ అవుట్ బుక్ ను ప్రత్యేకంగా రూపొందించాలి. పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం కొనసాగుతున్నప్పటికీ, మెజారిటీ పాఠశాలల్లో పాఠశాల వాతావరణం తెలుగులోనే కొనసాగుతున్నది. దీన్ని మార్పు చేయాల్సిన అవసరం ఉన్నది. టీచర్లలో ఇంగ్లీష్ నైపుణ్యం పెంపుదలకై ప్రత్యేక కార్యాచరణ అవసరం. భౌతిక మరియు ఇతర వనరుల కల్పన. పాఠశాలను ఆకర్షణీయంగా తీర్చి దిద్దాలి. అకాడమిక్ ఇయర్ ప్రారంభంలోనే పాఠశాలలకు అన్ని రకాల గ్రాంటులు విడుదల చేయాలి. గ్రాంటుల నిర్వహణపైన పర్యవేక్షణ సరిగ్గా ఉండాలి. ప్రతి పాఠశాలకు సర్వీస్ పర్సన్‌లను, నైట్ వాచ్‌మెన్‌లను నియమించాలి. కంప్యూటర్, సైన్స్ ప్రయోగశాలలను, లైబ్రరీలను విధిగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌ను తప్పనిసరిగా నియమించాలి. అవుట్ డోర్, ఇన్నర్ డోర్ గేమ్స్, స్పోర్ట్సులకు ప్రాధాన్యత ఇవ్వాలి. సమాజానికి మన బడులల్లో మంచి విద్య అందుతుందనే నమ్మకం కలిగితే తప్ప విద్యార్థుల నమోదును పెంచలేదు. అందుకై మన పాఠశాలల విద్యార్థుల ప్రతిభను బహిరంగంగా మూల్యాంకనం చేయుటకు సిద్ధపడే విధంగా టీచర్ల పనివిధానాన్ని మార్పు చేసుకోవాల్సిన అవసరం ఉంది. వేసవిలో ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని తీసుకోవాలి. ప్రతి మండంలో నమోదు పెంపుదలకై ఒక కమిటీని అధికారులు, టీచర్లు, పౌర సమాజంతో కలిపి ఏర్పాటు చేసుకోవాలి. ప్రచార కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి. ఫీడిరగ్ గ్రామాలలో విద్యార్థుల కోసం రవాణా సౌకర్యాన్ని కల్పించాలి. పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని అమలు చేయాలి. పాఠశాల భౌతిక స్థితిగతులను అధునాతన పద్ధతిలో మార్పులు, చేర్పులు చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి కోరారు.

# ఎన్నికల కేసు కొట్టివేతకు రేవంత్ పిటిషన్



**హైదరాబాద్, ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై భాజపా నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. భాజపాకు పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు.. విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పారని కాసం తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం ఆడియో, వీడియో క్లిప్పింగ్‌లను సైతం కాసం కోర్టుకు సమర్పించారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

# కాశ్మీర్ దాడి ఇంటిలిజెన్స్ వైఫల్యం

## -ఎఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ



**హైదరాబాద్ ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జమ్మూకాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిని ఎఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఖండించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఇంటెలిజెన్స్ వైఫల్యం వల్లే ఈ దాడి జరిగింది. ఈ దాడికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఈ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి' ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పహల్గామ్‌లో నిన్న జరిగిన ఉగ్రదాడిలో అమాయక ప్రజలు చనిపోయారు. వారిని విచక్షణారహితంగా చంపారు. చంపేముందు ఉగ్రవాదులు వారి మతం గురించి అడిగారు. ఈ దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రభుత్వం ఉగ్రవాదులను శిక్షిస్తుందని ఆశిస్తున్నాము. ఉగ్రవాదుల చేతిలో మరణించిన వారి కుటు-ంబాలకు మేము అండగా నిలుస్తాము. గాయపడిన వారు వీలైనంత త్వరగా కోలుకోవాలని కోరుకుటు-న్నాము అని ఒవైసీ అన్నారు.

# ఉగ్రదాడిపై దర్యాప్తు ముమ్మరం..

## రంగంలోకి ఎన్ఐఏ బృందం

**శ్రీనగర్, ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**




పహల్గాం లో ఉగ్రవాదులు జరిపిన క్రూరమైన దాడి ఘటనపై దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇప్పటికే జమ్ముకశ్మీర్ పోలీసులు ఘటనపై దర్యాప్తు చేస్తుండగా తాజాగా జాతీయ దర్యాప్తు సంస్థ రంగంలోకి దిగింది. బుధవారం మధ్యాహ్నం జాతీయ దర్యాప్తు సంస్థకు చెందిన ఓ బృందం ఉగ్రదాది జరిగిన ప్రాంతానికి చేరుకుంది.కాగా, జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంకు సమీపంలోగల బైసరాన్ లోయలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఐదుగురు ముష్కరులు సైనికుల దుస్తుల్లో వచ్చి పర్యాకులే లక్ష్యంగా కాల్పులకు తెగబడ్డారు. మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుష పర్యాటకులను కాల్చిచంపారు. కాల్పుల్లో మొత్తం 28 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉగ్రదాడి సమాచారం అందిన వెంటనే కేంద్ర హోంమంత్రి అమిత్ షా జమ్ముకశ్మీర్‌కు వెళ్లారు. ప్రధాని మోదీ తన సౌదీ పర్యటనను కుదించుకుని తిరిగొచ్చారు.

# 6న ఉస్మానియా యూనివర్సిటీ ఆవిర్భావ దినోత్సవం

**హైదరాబాద్ ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**



ఉస్మానియా యూనివర్సిటీ ఆవిర్భావ వేడుకలకు సిద్ధమవుతోంది. ఈ మేరకు ఈనెల 26న జరగనున్న 108వ ఆవిర్భావ దినోత్సవ వాల్‌పోస్టర్‌ను మంగళవారం రిజిస్ట్రార్, ఓఎస్డీ, ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, డైరెక్టర్లతో కలిసి ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ ఆవిష్కరించారు.వీసీ మాట్లాడుతూ.. విద్య, పరిశోధనా రంగాల్లో ఓయూ ప్రపంచ వ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి పబ్లిక్ అఫైర్స్ సలహాదారు, ఓయూ పూర్వ విద్యార్థి కె. కేశవరావు ముఖ్య అతిథులుగా, ఓయూ పూర్వవిద్యార్థి, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, ఓయూ వ్యవస్థాపకుడునిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ మనవడు, నవాబ్ మీర్ నజఫ్ అలీఖాన్ గౌరవ అతిథులుగా పాల్గొంటారని చెప్పారు.

# ఉపాధ్యాయ సంఘాలతో పాఠశాల విద్య






## - విద్యార్థుల నమోదు అంశాలపై విద్యాశాఖ కార్యదర్శి ముఖాముఖి..



**హైదరాబాద్, ఏప్రిల్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పాఠశాల విద్య – ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు అంశాలపై పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారానా ఉపాధ్యాయ సంఘాలతో ఎస్ సి ఆర్ ఏ టి గోదావరి సమావేశ మందిరంలో ముఖాముఖి సమావేశం నిర్వహించడం జరిగింది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ పక్షాన పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా టిఆర్టిఎఫ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు కటకం రమేష్ ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి విద్యార్థుల నమోదు, సమగ్ర అభివృద్ధి తదితర అంశాలపై ప్రభుత్వానికి పలు సూచనలు చేసి సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, నేడు నిర్వహిస్తున్న సమావేశానికి ఉపాధ్యాయ సంఘాలను ఆహ్వానించి నిర్వహించడాన్ని టి ఆర్ టి ఎఫ్ పక్షాన స్వాగతిస్తూ ఈ క్రింది సూచనలను తమ దృష్టికి సమర్పిస్తున్నాము. పాఠశాలలో విద్యార్థుల పెంపుదలకు, ఆ గ్రామంలోని ఉపాధ్యాయులతో పాటు ఆ గ్రామంలోని ప్రభుత్వ ఉద్యోగులందరినీ అనగా గ్రామస్థాయిగాని, మండలం అయితే మండల స్థాయి గాని అక్కడునటువంటి అంగన్వాడీలు కానీ, కస్తూర్బాలు గాని వివిధ పోలీస్ ఆఫీసర్స్ గాని, రెవెన్యూ గాని, స్థానిక ప్రజా ప్రతినిధులు ఇలా అందరూ కలిసి ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలు తెలుపుతూ ఒక టీం గా, వివరిస్తూ ప్రచార కార్యక్రమం నిర్వహించాలి. విస్తృత కరపత్రాలు, బ్యానర్స్ ప్రచారంలో వాడాలి. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్పించాలి. విద్యార్థి కేంద్రంగా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలకు వచ్చేది పేద పిల్లలే. పొద్దున పాఠశాలకు రాగానే అల్పాహారం, పాలు అందించాలి. మాతృభాషలో బోధిస్తూనే, స్థానిక డిమాండ్ మేరకు ఆంగ్ల భాషను నేర్పించాలి. పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా ఉండాలి, ప్రాథమిక తరగతిలో అక్షర జ్ఞానం నేర్చుకున్న ఒకటవ తరగతి విద్యార్థి, తదుపరి అన్ని తరగతులు అవలీలగా చదవగలడు, రాయగలరు.

ప్రాథమిక పాఠశాల బలోపేతమే గుణాత్మకమైన విద్య, విద్యార్థుల సంఖ్య పెంపుదలకు దోహదమవుతుంది. ప్రతి తరగతికి ఒక గది, ప్రతి తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు ఉండి తీరాలి. ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయ పోస్టు ఉండాలి ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ఉండాలి. మాతృభాష ద్వారానే ఇతర భాషలకు మనం త్వరగా వెళ్లగలం. మాతృభాష ప్రావీణ్యత లేకుండా ఇతర ఏ భాషను మనం పొందలేము. మాతృభాషా పటిష్టతకు మాతృభాష ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలలో ఉండాలి. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్య ప్రవేశపెట్టాలి. ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో పూర్తిగా స్కూలుకు పరిమితమయ్యే జాబ్ చార్ట్ వారికి కేటాయిస్తూ పిల్లల్లో ఆరు సంవత్సరాలు వచ్చేవరకు ఒకటవ తరగతి గది స్థాయిని చేరుకునేలా పూర్వ ప్రాథమిక పాఠశాలలో విద్యా బోధన జరగాలి. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అకాడమిక్ క్యాలెండర్ ని పాఠశాలలకు అందు బాటులోకి తీసుకువచ్చి తదనుగుణమైన కార్యక్రమాలను మాత్రమే ఆ విద్యా సంవత్సరంలో కొనసాగేలా స్పష్టమైన ఆదేశాలను ఇవ్వాలి. ఆకస్మికంగా ఇతర కార్యక్రమాలు ఏవి కూడా బోధన అభ్యసన ప్రక్రియకు ఆటంకం కలిగించే విధంగా విద్యా సంవత్సరం మధ్యలో చేపట్టకూడదు. ప్రస్తుత విద్యార్థుల మానసిక స్థితిగతులకు అనుగుణమైన సైకలాజికల్ ఇష్యూస్ పై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించాలి. ఉదాహరణకు విద్యార్థుల్లో రోజురోజుకు పెరుగుతున్న మొబైల్ ఫోన్ వినియోగం, ఆన్లైన్ గేమ్స్ తదితరుల వల్ల విద్యార్థుల్లో ఏర్పడిన మానసిక స్థితిగతులను పూర్తిస్థాయిలో చర్చించాల్సిన అవసరం ఉంది. ప్రతి పాఠశాల కు డిజిటల్ బోర్డు ఏర్పాటు చేసి కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ ను నియమించి, విద్యార్థుల్లో కంప్యూటర్ చదువు పట్ల అవగాహన కల్పించాలి. టి ఎల్ ఎం ను ప్రభుత్వం సప్లై చెస్తే బాగుంటుంది ప్రైమరీ టీచర్స్ ను హైస్కూల్ కు డిప్యూటేషన్ వేసే విధానానికి స్వస్తి చెప్పాలి. హైస్కూల్స్ లో అవసరమైన చోట విద్యా వాలంటీర్లను విద్యాసంవత్సరం ప్రారంభం లోనే తీసుకోవాలి సరియైన సమయానికి మధ్యాహ్న బోజన బిల్లులు చెల్లించాలి. వారానికి 3 గుడ్లు పెట్టడం పిల్లలకు అందించాలి. ప్రభుత్వం ఇచ్చిన మెనూ పాటించే విధంగా నిధులు కేటాయించాలి. పేద పిల్లల పౌష్టికాహార లోపం కూడా విద్యాబోధన లో ప్రధాన భూమిక ఉంటుంది. ప్రతి పాఠశాల కనీసం మూడు సిలండర్లను ప్రభుత్వమే ప్రతి నెలా సప్లై చేయాలి. రుచికరమైన భోజనం అందించడానికి వంటలు చేసే వారికి శిక్షణ ఇప్పించి. వారికి అడ్వాన్స్ పేమెంట్ చేయాలి. విద్యా సంవత్సరం ప్రారంభంలోపే పిల్లలకు దుస్తులు, బెల్ట్ , టైస్, బాగ్స్ అందించాలి. పాఠశాల ప్రారంభానికి ముందే ఈ కార్యక్రమాల ద్వారా ఒక పండగ వాతావరణాన్ని పాఠశాలలో తీసుకొని రావాలి. పాఠశాలలను మెర్జ్ చేయకుండా, జీరో స్ట్రెంత్ లేక అతి తక్కువ విద్యార్థుల పాఠశాలలను నూతన హ్యాబిటేషన్లకు పంపించాలి. అక్కడున్న పేద విద్యార్థులకు పాఠశాలను అందుబాటులోకి తీసుకొని రావాలి. జీరో స్ట్రెంత్ టెన్త్ పాఠశాలలు నూతన హ్యాబిటేషన్ కు తరలింపబడిన పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

విద్యా సంవత్సరం ప్రారంభం వరకే ఏ పాఠశాలలో కూడా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉండకుండా చూసుకోవాలి. అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు ఉండేటట్టు చూసుకోవాలి. మేటర్నిటీ లీవ్, లాంగ్ మెడికల్ లీవ్, విదేశీ పర్యటనకు ఆరు మాసాలు వెళ్ళ ఉపాధ్యాయుల స్థానంలో వెంటనే సర్ఫస్ ఉపాధ్యాయుని కానీ లేక ఒక విద్యా వాలంటరీ గాని వెను వెంటనే పాఠశాలలకు పంపించాలి. ప్రాథమిక పాఠశాలలో రేషనలైజేషన్, ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1:20 చేయాలి. ఉన్నత పాఠశాలలో 30 మంది విద్యార్థులు దాటిన తర్వాత రెండవ సెక్షన్ అనుమతించాలి. రెండవ సెక్షన్ ప్రారంభిస్తున్న సందర్భంలో ఒక సబ్జెక్టుకు కాకుండా అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులను అందించాలి. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న అప్గ్రేడ్ హై స్కూల్స్ బై ఫర్ కేషన్ పూర్తి చేయాలి. అటెండర్, స్వీపర్, స్కావెంజర్ లేక, పాఠశాలలు పరిశుభ్రంగా లేక, పరిశుభ్రమైన వాటర్ అన్ని పాఠశాలలో లేక, మూత్రశాలలు శుభ్రంగా లేకుండా ఉన్నటువంటి పరిస్థితి పాఠశాలలో ఉండకూడదు. హై స్కూల్ హెడ్మాస్టర్ కు తన క్లస్టర్ పాఠశాలలు తర్వాత మండల విద్యాధికారిగా బాధ్యతలు తన పాఠశాల బాధ్యతలు సరికాదు. పూర్తిస్థాయి మండల విద్యాధికారిని నియమించాలి. ఆంధ్రప్రదేశ్లో అకాడమిక్ మరియు అడ్మినిస్ట్రేట్ మండల విద్యాధికారి 1, మండల విద్యాధికారి 2 సమర్థవంతంగా నడుస్తుంది. ఆ విధానాన్ని తెలంగాణలో కూడా ప్రవేశపెట్టాలి. డైట్ కళాశాలలో రెగ్యులర్ అధ్యాపకులు లేరు. డిప్యుటేషన్ ఉపాధ్యాయులతో సంవత్సరాలుగా నడుస్తుంది. ఒక ఉపాధ్యాయున్ని తయారుచేసే కర్మాగారం ఇది. తక్షణం పూర్తిస్థాయి అధ్యాపకులను నియమించాలి. వారి ద్వారా సుశిక్షితులైన ఉపాధ్యాయులను తయారు కాబడాలి. 33 జిల్లాలు ఉంటే రెగ్యులర్ డిఇఓ లు 12 మాత్రమే. ఒక జిల్లా గానీ ఒక మండలం గానీ ఏర్పడినప్పుడు ఆ మండలానికి అన్ని రకాలుగా ఒక ఎస్పి, ఒక కలెక్టర్, ఎమ్మార్వో , ఒక సబ్ ఇన్స్పెక్టర్, ఒక మండల రెవెన్యూ అధికారి ఇట్లా అన్ని పోస్టులు సాంక్షన్ కాబడ్డాయి. కానీ నిర్లక్ష్యం చేయబడ్డది విద్యా శాఖ మాత్రమే. అన్ని జిల్లాలకు డీఈవో పోస్టులు సాంక్షన్ చేయాలి. మండల విద్యాధికారి పోస్టులు కూడా సాంక్షన్ చేయాలి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక డిప్యూటీ ఈవో పోస్ట్ ను కూడా శాంక్షన్ చేయాలి. పాఠశాలకు ఇచ్చే గ్రాంట్ హడావుడిగా మార్చి నెలలో విడుదల చేసి జూన్ జూలై నెలలలో యు సి లు అడగడం బాగా లేదు.. ప్రతి సంవత్సరం పాఠశాల ప్రారంభంలోనే విడుదల చేసి ఆ విద్యా సంవత్సరం మొత్తం వివిధ కార్యక్రమాలు కొనసాగే విధంగా నిధులు విడుదల చేయాలి.బయో సైన్స్ మరియు ఫిజికల్ సైన్స్ పూర్తిగా 100 మార్కుల పేపర్లు పెట్టాలి. ఎంఈఓ లు గా పనిచేసే పాఠశాలలో తదుపరి సీనియర్ ఉపాధ్యాయునికి ఎఫ్ఎసి ఇవ్వాలని వారు కోరారు. ప్రతి పాఠశాల కు శాశ్వత ప్రాతిపదికన స్కావెంజర్ పోస్ట్ మంజూరు చేయాలి ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజన ఇన్చార్జి నుండి తొలగించాలి. అనేక రకాల శిక్షణలు అకాడమిక్ ఇయర్ మధ్యలో ఇస్తున్నారు. రకరకాల ప్రోగ్రాములు అందులో పార్టిసిపేషన్ కొన్ని అవసరం కొన్ని అనవసరంగా ఉన్నాయి. విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది. సెన్సస్ మరియు ఉపాధ్యాయ శిక్షణలన్నీ వేసవి సెలవులోనే పూర్తి చేయాలి. విద్యాశాఖను నాన్ వెకేషన్ డిపార్ట్మెంట్ గా ప్రకటించాలి. విద్యార్థులకు మాత్రమే సెలవులు. పాఠశాలల్లో ఎక్కువమంది విద్యార్థులను ఎన్రోల్మెంట్ చేసిన వారికి బదిలీ పదోన్నతులలో ప్రాధాన్యత సరి అయినది కాదు. పట్టణ ప్రాంతాల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంది. తాండాలు వివిధ మారుమూల ప్రాంతాల్లో విద్యార్థుల సంఖ్య ఆ గ్రామంలోనే తక్కువగా ఉంటుంది. దీన్ని బేస్ చేసుకొని వీరికి బదిలీ పదోన్నతుల్లో ప్రయారిటీ ఇవ్వటం సరైన విధానం కాదు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల కల్పనలో లేక స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా విద్యార్థుల సంఖ్యను పెంపొందించుకోవచ్చు. ప్రతి సంవత్సరం నియామకాలు, బదిలీ, పదోన్నతుల క్యాలెండర్ విధిగా పాటించాలి వేసవి సెలవుల్లోనే బదిలీలు పదోన్నతులు నియామకాలు పూర్తి చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో అన్ని కూడాను ఇంగ్లీష్ మీడియం పాఠశాలలుగా మారాయి. తెలుగు మీడియం ఉపాధ్యాయులే ఇంగ్లీష్ మీడియం లో బోధన చేస్తున్నారు. ఆంగ్ల భాష పర ఇబ్బందులు తీవ్రంగా ఉన్నాయి. ఆంగ్ల భాష బోధన నైపుణ్యాలను వేసవి సెలవులు ఉపయోగించి శిక్షణ ఇవ్వాలి. శిక్షణా కార్యక్రమాలు టీచర్లపై ఒత్తిడి పెంచేలాగా కాకుండా, ఆచరణ సాధ్యంగా ఉండాలి

ఎఫ్ ఏ లపై అకడమిక్ ఇయర్ ప్రారంభం లోనే స్పష్టత ఇవ్వాలి. 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ఒకేవిధమైన ప్రశ్నాపత్రం ఉండాలి

పాఠ్య పుస్తకాల సిలబస్ విషయంలో ఆలోచించి తగ్గిస్తే బాగుంటుంది. ఉపాధ్యాయున్ని తరగతి గదిలో ప్రశాంతంగా ఉంచాలి. స్పౌజ్ బదిలీల పూర్తి, 317 స్థానికత కోల్పోయిన బాధితులకు డిస్లోకేటెడ్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి. ఉపాధ్యాయులకు సమానంగా రావలసిన ఉత్తర్వుల విషయంలో వైరుధ్యాల వలన కోర్టుకు ఎక్కువ మంది వెళ్తున్నారు. ఇది ఉపాధ్యాయలకు మెంటల్ పీస్ లేకుండా చేస్తున్నది. ఇది కూడా తరగతి బోధనలో ప్రభావం చూపెడుతుంది. ఒక న్యాయమైన ఉత్తర్వులు అందరికీ ఇవ్వాల్సింది, కొందరికే ఇవ్వడం వలన వారు 10 సంవత్సరాలు కోర్టుల చుట్టూ, అధికారుల చుట్టూ, సంఘాల చుట్టూ, ప్రజా ప్రతినిధుల చుట్టూ, తిరుగుతున్న సందర్భాన్ని, ఉదాహరణలతో కూడా టి ఆర్ టి ఎఫ్ వివరించింది. న్యాయమైన ఉత్తర్వులను కోర్టుల దాకా వెళ్లకుండా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అధికారులే ఉత్తర్వులు జారీ చేస్తే ఇది కూడా తరగతి గది బోధనలో మంచి ప్రభావాన్ని చూపెడుతుంది. నో బ్యాక్ డే, బాలసభ, పేరెంట్స్ టీచర్స్ సమావేశం నెలలో ఉండేలా టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి సూచన చేశారు.